విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

'మహా పడావో' జయప్రదం కోరుతూ బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-మచిలీపట్నం : మచిలీపట్నంలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో మహాపడావో కార్యక్రమానికి మద్దతుగా సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. 10 కేంద్ర కార్మిక సంఘాల ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల 9వ తేదీన విజయవాడలో జరిగే మహాపడావో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ అందులో భాగంగా క్విట్ ఇండియా స్ఫూర్తితో క్విట్ మోడీ, సేవ్ ఇండియా, సేవ్ పబ్లిక్ సెక్టార్ విశాఖ ఉక్కు ప్రైవేటుకరణ చేయరాదని, విజయవాడలో జరిగే మహాసభను ఏఐయూటీసీ. సీఐటీయూ, ప్రజా సంఘాలు స్థానిక కోనేరు సెంటర్లో బైక్ ర్యాలీ నిర్వహించి రేవతి హాల్ సెంటర్ మీదుగా లక్ష్మీ టాకీస్ సెంటర్ చేరుకుని మరళా తిరిగి ఈ బైక్ ర్యాలీ కోనేరు సెంటర్‌కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి లింగం ఫిలిప్, అధ్యక్షులు బెల్లంకొండ కోటేశ్వరరావు, నాయకులు కరపాటి సత్యనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు, తురక లక్ష్మణరావు, బూర సుబ్రహ్మణ్యం, సిహెచ్ జైరావు, కొడాలి శర్మ, కొడాలి సుజాత, వై జ్యోతి, పోలి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల పేరుతో చంద్రబాబు విచిత్ర విన్యాసాలు : కొడాలి నాని

విశాలాంధ్ర - గుడివాడ : ప్రాజెక్టుల పరిశీలన పేరుతో రాష్ట్రంలో చంద్రబాబు విచిత్ర విన్యాసాలు చేస్తున్నాడని, మంత్రి పెద్దిరెడ్డి పేరు చెబితేనే చంద్రబాబు ఉలిక్కి పడే పరిస్థితికిలో వచ్చారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని వ్యగం వాఖ్యానించారు. సోమవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ కుప్పంతో పాటు ఆంధ్రప్రదేశ్ నుండి చంద్రబాబును తరిమికొట్టే వరకు పెద్దిరెడ్డి నిద్రపోరన్నారు. ఎపుడు పవన్‌కాల్యాణ్‌ను దత్తపుత్తుడు, ప్యాకేజీస్టార్ అంటు దనదైన శైలిలో విమర్శించే కొడాలి నాని తన మనసు మర్చుకున్నారో లేక తనను కూడ ఏదో చిత్రంలో పెట్టి విమర్శిస్తారు అనుకున్నారు తెలియదు కానీ, అయన మాటాలు మాత్రం రాజీపడిన వ్యక్తిలా మట్లాడం విచిత్రమేగానే ఉన్నాయి ? ఇటీవల విడుదలై బ్రో చిత్రంలో మంత్రి అంబటిని విమర్శించే విధంగా పెట్టిన కొన్ని సన్నివేశలకు బయపడ్డారో ఏమో తెలియదు కానీ, పవన్‌కాల్యాణ్‌కు నేను కొన్ని సూచనలు చేస్తునాని కొడాలి నాని అన్నారు.

గద్దర్‌కు నివాళులు

విశాలాంధ్ర-గుడివాడ : ప్రజా గాయకుడు గద్దర్ దళితలపై జరిగి అన్యాయలపై తన విప్లవ పాటలతో వేలాది మంది గుండెలో చిరస్థయిగా నిలిచిపోతారాని దళిత నాయకులు పొంగులేటి జయరాజు, కంచర్ల సుధాకార్‌లు అన్నారు. సోమవారం స్థానిక ఎన్‌జిఓ హూమ్‌లో దళిత నాయకులు పొంగులేటి, కంచర్ల అధ్వర్యంలో అఖిలపక్ష నాయకులతో కలసి ప్రజాగాయకుడు గద్దర్ చిత్రాపటానికి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జివోస్ అసోసియేషన్ గుడివాడ శాఖ కార్యదర్శి గోగుళమూడి రాజేంద్రప్రసాద్, బిఎస్‌పి నాయకులు దారం కరుణకారరావు, మరియ్యాబాబు, వామపక్షా నాయకులు గూడపాటి ప్రకాష్‌బాబు, ఆర్‌సిపి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పాటల మాంత్రికుడు గద్దర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-అవనిగడ్డ : పాటల మాంత్రికుడు గద్దర్‌కు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు సోమవారం తన కార్యాలయంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ జడ్.పి.టి.సి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ ఉద్యమ కెరటం, ప్రజా గాయకుడు గద్దర్ అన్న గళం మూగపోయిందని పాటను చిరునామాగా చేసుకుని వాగ్గేయకారుడు గుమ్మడి విటల్ రావ్(గద్దర్) ఆదివారం హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి తుంగల సుమతీ, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు లంకమ్మ అమ్మవారి దేవస్థాన ట్రస్ట్ బోర్డు చైర్మన్ అన్నపరెడ్డి రామదాసు పాల్గొన్నారు.

పర్వతనేనికి నివాళులు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఎన్టీఆర్ స్టేడియం నిర్మాణానికి ఎనలేని కృషిని అందించిన పర్వతనేని జగనమోహనరావు శతజయంతిని ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ నడిబొడ్డున క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసేందుకు నాటి ముఖ్యమంత్రితో కలిసి పర్వతనేని జగన్మోహన్రావు చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం ఉపాధ్యక్షులు పాలేటి చంటి, సంయుక్తా కార్యదర్శి పర్వతనేని ఆనంద్, వైకాపా రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సభ్యులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

ఇరిగేషన్, డ్రైనేజీ పనులపై విజిలెన్స్ విచారించాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఇరిగేషన్, డ్రైనేజీల పనులపై విజిలెన్స్ విచారణ నిజనిర్ధారణ కమిటీ జరిపించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్పందనలో రెవెన్యూ కార్యాలయం, ఇరిగేషన్ కార్యాలయాల్లో అర్జీ సమర్పించి కార్యాలయాల ముందు సోమవారం నిరసన తెలియచేసి మాట్లాడారు. నియోజకవర్గంలో ఇరిగేషన్, డ్రైనేజీ పనులలో భారీ అవినీతి జరిగిందని పులిగడ్డ అక్విడెక్టుకు మరమత్తులు చేయకుండానే చేసినట్లుగా చెబుతున్నారన్నారు. కనీసం తూటుకాడ, గుర్రపుడెక్క కూడా తొలగించకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు వందలాది ఎకరాలు ముంపుకు గురైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.సి. సెల్ నాయకులు మాచవరపు ఆదినారాయణరావు, మండలి రాంమోహన్‌రావు, లింగం బాబూరావు, బడె సుబ్బారావు, యలవర్తి చిన్న, పులిగడ్డ నాంచారయ్య, బర్మా శ్రీను, షేక్ ఖలీల్, రేపల్లె అంకినీడు, పరిమిశెట్టి శేఖర్, తండు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలు

విశాలాంధ్ర-గన్నవరం : 12, 13 తేదీల్లో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం లో గల ఎస్ ఆర్ కే ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో 9వ రాష్ట్రస్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ బాయ్స్ గర్ల్స్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఉమ్మడి కృష్ణా జిల్లా జూనియర్ టీం సెలెక్షన్స్ విజయవాడ గుణదల ఇన్నర్ రింగ్ రోడ్‌లోని ఆంబిటర్స్ ఇంటర్ నేషనల్ స్కూల్‌లో జరగనున్నాయి.

'జాతీయ చేనేత వస్త్ర దినోత్సవం'

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో సోమవారం జాతీయ చేనేత వస్త్ర దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ కళాశాల బాటని మరియు బయోటెక్నాలజీ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాధవి అధ్యక్షో పన్యాసం చేస్తూ చేనేత వస్త్రాలు భారతీయ సంస్కృతిని ప్రతిబింబచేస్తాయన్నారు. విద్యార్థిని విద్యార్థులకు"భారత చేనేత వస్త్రాలుచేనేత మన సంస్కృతి"అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మంజుల, అధ్యాపకులు అనిల్ ,వసుధ, నాగ పరమేశ్వరి తదితర అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

పూడికతీతకు శాశ్వత పరిష్కారం



విశాలాంధ్ర-పెదపారుపూడి : పెదపారుపూడి పాలకోడు డ్రెయిన్ శాశ్వత పరిష్కారం కోసం మూడు ప్రొక్లెన్లతో కాలువ పూడిక తీత పనులు చేపట్టినట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాలి రఘుబాబు సోమవారం అన్నారు. రైతులు, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నాట్య కళాపీఠంలో ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠం లో 2023విద్యా సంవత్సరంలో కూచిపూడి నాట్యంలో ప్రారంభమయ్యే నాలుగు సంవత్సరాల సర్టిఫికెట్ కోర్సు, రెండు సంవత్సరాల డిప్లమో కోర్సు, ఒక సంవత్సరంసాత్వికాభినయం, యక్షగానం, అన్నమయ్య పద సంకీర్తన కోర్సులు, రెండు సంవత్సరాలఎం పి ఏ కోర్సులో చేరే విద్యార్థిని విద్యార్థులకు ఆ కళాపీఠం ప్రధానాచార్యులు డాక్టర్.వేదాంతం రామలింగ శాస్త్రి సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ ఇంటర్వ్యూలకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి 136 మంది విద్యార్థులు హాజరైనారు. వీరి దరఖాస్తులను పరిశీలనలో ఈయనకుకళాపీఠం పర్యవేక్షకులుపి.పార్థసారథి, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ ఏలేశ్వరపుశ్రీనివాసులు, డాక్టర్ చింతా రవి బాలకృష్ణ సహకరించారు.

చేనేత కళలను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : చేనేత వస్త్రాలను ధరించి, మన నేతన్నల కళా నైపుణ్యాన్ని, సాంస్కృతిక వారసత్వ సంపదను, చేనేత రంగాన్ని అందరూ ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పిలుపునిచ్చారు. సోమవారం 9వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్. హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ, నేతన్నలందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు ముందుగా తెలియజేసినట్లు చెప్పారు స్వదేశీ ఉద్యమానికి గుర్తుగా 2015 నుండి ప్రతి సంవత్సరం ఆగస్ట్ 7న జాతీయ చేనేత దినోత్సవం ప్రతి ఏటా ఇదే రోజున జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని లక్షలాది మంది నేత కార్మికులకు ఉపాధి కల్పించడంలో చేనేత పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం నాయకులు పోలవరంకు చెందిన శ్రీనివాస్, జంజనం కనకదుర్గ లు మాట్లాడుతూ, చేనేత రంగం అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు కృషి చేయాలనీ, అందరూ చేనేత వస్త్రాలు ధరించి ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం, జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మల్లవోలు గ్రామానికి చెందిన పిచ్చుక కోట సుబ్రమణ్యం, ఐదుగుళ్లపల్లి గ్రామానికి చెందిన కోట సుబ్బయ్య, పెడనకు చెందిన గుమ్మడి దుర్గారావు, బూసం శ్యామలరావు, గుత్తికొండ సత్యనారాయణ, శ్యామల తదితర సీనియర్ వీవర్లను, చేనేత రంగానికి చెందిన నాయకులను జిల్లా కలెక్టర్ శాలువా తరహాలో ఉన్న మేలిరకపు చేనేత వస్త్రాన్ని వారికి కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి సన్మానించారు. చేనేత వస్త్రాలు దరిస్తానని, అందరూ దరించేటట్లు కృషి చేస్తామని, వారసత్వ కళా రంగాన్ని కాపాడుతమని అందరితో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి కే. అప్పారావు, భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ సూపరెండేంటి ఆఫ్ టెక్స్ టైల్స్, చేనేత సేవా కేంద్రం(విజయవాడ) అధికారి ఢిల్లి బాబు, జిల్లాలోని వివిధ చేనేత సహకారసంఘాల ప్రతినిధులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించండి

స్పందన అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్‌ఓ ఎం వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఐ కిషోర్, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శివ నారాయణ రెడ్డి లతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి పలు ప్రాంతాల ప్రజల నుండి విజ్ఞాపన పత్రాలు స్వీకరించారు. కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఆలకించారు. సంబంధిత అధికారులను పిలిపించి అర్జీల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అధికార యంత్రాంగం మొత్తం 185 అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో జ్యోతిబసు, డిఆర్‌డిఏ ద్వామా పిడిలు పిఎస్‌ఆర్ ప్రసాద్, జి వి సూర్యనారాయణ, డిపిఓ నాగేశ్వర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, ముడా వీసి రాజ్యలక్ష్మి, డిఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, డీఈవో తెహరా సుల్తానా, వృద్ధులు దివ్యాంగుల శాఖ ఏడి కామరాజు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను అన్ని విధాల ఆదుకుంటాం

రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులను అన్ని విధాల ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్లో జరిగిన స్పందన కార్యక్రమంలో వయోజన వృద్ధులు, దివ్యాంగుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ 5 మంది అంధులకు నియామక పత్రాలు అందజేశారు. వీరిలో పెంటపాటి ఈశ్వర కుమారును పశుసంవర్ధక శాఖ విజయవాడలో ఆఫీస్ సబార్డినేటుగా, బందారు ధనలక్ష్మిని జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం విజయవాడలో ఆఫీస్ సభార్డినేటుగా, గొల్లమందల విజయమ్మ నూజివీడు మున్సిపల్ కార్యాలయంలో ఆఫీస్ సభార్డినేటుగా, పినిశెట్టి కృష్ణవేణిని నందిగామ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ లో స్వీపర్‌గా, మాతంగి కిషోరును విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఫిట్టర్ బెడ్ ఆపరేటర్‌గా కేటాయిస్తూ కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డి ఆర్ ఓ ఎం వెంకటేశ్వర్లు, దివ్యాంగుల శాఖ ఏడి కామరాజు, ఆర్ డి ఓ ఐ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు చర్యలు

ఈనెల 10వ తేదీ నుండి జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్న జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్లో జరిగిన స్పందన కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంపై రూపొందించిన గోడ పత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డి ఆర్ ఓ ఎం వెంకటేశ్వర్లు, డిఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, ఆర్ డి ఓ ఐ కిషోర్, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి శివ నారాయణ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-పమిడిముక్కల: బాలింతలు గర్భిణులకు రక్తహీనత నిరోధించేందుకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ ఝాన్సీ రాణి అన్నారు. సోమవారం కృష్ణాపురంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు ఇవ్వడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ యంపిపి గంజాల సీతారామయ్య అంగన్వాడీ టీచర్లు ఆనందం కుమారి వీర కుమారి ఎ.ఎన్.యం. సుమలత తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ముఖ్యంగా గర్భవతులు బాలింతలు తల్లులకు పౌష్టికరమైన ఆహారం అందించేందుకు మండలంలో 39 అంగన్వాడీ కేంద్రాల పరిధిలో అవగాహన కల్పించాలని సూచించిన మేరకు ఆగస్టు ఒకటవ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని ఎంపీపీ గోగం సురేష్ సోమవారం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరములో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం. శివ నాగమణి అధ్యక్షతన జరిగిన సమావేశమునకు సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పొనుగు మాటి రజిని, వెంట్రప్రగడ ఎంపిటిసి జాజుల శ్రీనివాసరావు, పాములపాడు సర్పంచ్ ప్రత్తిపాటి హర్షవర్ధన్ రావు, ఎంపీడీవో టీ. సీతామహాలక్ష్మి, డిటి వాణి, గర్భవతులు, బాలింతలు, సచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిఎల్‌ఓలతో రివ్యూ సమావేశం

విశాలాంధ్ర-పెడన: పట్టణంలో ఎన్నికల సర్వే నిమిత్తం బి ఎల్ వో లతో పెడన మున్సిపల్ కమిషనర్ బి మహేంద్ర రివ్యూ సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వే ఎటువంటి పొరపాట్లు లేకుండా, రాజకీయ నాయకుల, మరియు వాలంటీర్లు ప్రమేయం లేకుండా సర్వే ని పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు.

జగనన్నకు అండగా ఉండండి-మంత్రి జోగి

విశాలాంధ్ర-పెడన: పింఛన్లు,రైతు భరోసా, అమ్మ ఒడి, పంటల బీమా, మరెన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నకు అండగా ఉండాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. సోమవారం పెడన మండలం బల్లిపర్రు గ్రామంలో గడపగడప కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి వారు పొందిన లబ్ధి పథకాల వారీగా వివరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ పథకాలన్నీ ఎవరిస్తున్నారని ప్రశ్నించగా జగనన్న అంటూ లబ్ధిదారులు ముక్తకంఠంతో బదులిచ్చారు. ఇంత మంచి చేస్తున్న అన్నం పెడుతున్న జగనన్నకు మద్దతు పలికి అండగా ఉండాలని మంత్రి లబ్ధిదారులకు సూచించారు.గ్రామంలో వివిధ పథకాల క్రింద పొందుతున్న లబ్ధి వివరాలు మంత్రి వివరిస్తూ గ్రామంలో 364 మందికి పింఛన్లు, 112 మందికి వైయస్సార్ చేయూత, 91 మందికి కాపు నేస్తం, 179 మందికి అమ్మఒడి, 52 మందికి జగనన్న విద్యా దీవెన, 48 మందికి జగనన్న వసతి దీవెన , 63 మందికి జగనన్న తోడు, 23 మందికి వాహన మిత్ర, 480 మందికి రైతు భరోసా పథకాలు ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పెడన ఎంపీపీ రాజులపాటి వాణి, మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గరికపాటి చారుమతి, పార్టీ మండల కన్వీనర్ కొండవీటి నాగబాబు, గరికపాటి రామానాయుడు, ఎమ్మార్వో మధుసూదనరావు ఎంపీడీవో రెడ్డయ్య, ఎంఈఓ 2 హరనాథ్, మాజీ ఎంపీపీ రాజులపాటి అచ్చుతరావు, ఆర్.బి.కె చైర్మన్ మేకల రవీంద్ర కుమార్, స్థానిక నాయకులు బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ సంపూర్ణ పోషణ సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-కూచిపూడి : గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేసే బలవర్ధకమైన ఆహార పదార్థాలను వృధా చేయవద్దని ప్రత్యేక ఆహ్వానితులు గర్భిణీలకు, బాలింతలకు హితవు పలికారు .మొవ్వ మండలం కాజ పంచాయతీ పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాలలో టేక్ హోమ్ రేషన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఉప సర్పంచ్ మంద శ్రీనివాస్ రెడ్డి, రైతు భరోసా కేంద్రం చైర్మన్ పేకేటి సీతారామిరెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వం ఖర్చును సైతం వెనకాడకుండా గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యవంతంగా రక్తహీనత లేకుండా ఉండాలనే లక్ష్యంతో పోషణ కిట్ అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సిహెచ్ అనిత, డి రాజా రత్నం, ఏ విజయశ్రీ, టీ రజిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

అవినీతికి మార్గంలా ఇరిగేషన్ వ్యవస్థ

విశాలాంధ్ర-నాగాయలంక : అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలో ఇరిగేషన్ వ్యవస్థ అవినీతికి మార్గంలా మారిందని మాజీ ఉప శబాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. నాగాయలంక మండలం టీ.కొత్తపాలెంలో కృష్ణానది కరకట్ట సమస్యను సోమవారం బుద్ధప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నాలుగేళ్ళ పాలనలో సముద్రపు కరకట్ట, కృష్ణానది కరకట్ట అనేక చోట్ల ధ్వంసమైందని, అవనిగడ్డ నియోజకవర్గంలో ఇరిగేషన్ వ్యవస్థ అవినీతికి మార్గంలా మారిందన్నారు. పనులు చేయకుండా బిల్లులు అయిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, నాగాయలంక మండల అధ్యక్షులు మెండు లక్ష్మణరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండవ బాలవర్ధి, జిల్లా మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, భావదేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత రహదారులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అంతర్గత సిమెంట్ రోడ్లను పాఠశాల పూర్వ విద్యార్థి, గూడపాడు వాస్తవ్యుడు గుత్తా బాలాజీ వితరణ చేసిన రూ.10 లక్షలతో నిర్మించారు. ఈ సందర్భంగా వాటిని లాంఛనంగా ప్రారంభించి ఆయనను సోమవారంపాఠశాల కుటుంబం ఘనంగా సత్కరించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సబ్బినేని సాంబశివ రావు, పూర్వ ప్రధానోపధ్యాయులు యన్. వి. శ్రీధర్, ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామ ప్రముఖులుమండవ బుజ్జి కోటేశ్వర రావు, తాతినేని పూర్ణచంద్రరావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడుతాతినేని శరత్ కుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు మండవ లక్ష్మీ నీలవేణి,మండవ కోటేశ్వర రావు, తాతినేని అమరేంద్ర , జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధ రాజుతదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బాలాజీ ధాతృత్వాన్ని కొనియాడారు. పాఠశాలలో అంతర్గత రహదారుల కోసం పూర్వ ప్రధానోపాధ్యాయులు ఎస్ వి శ్రీధర్ చేసిన కృషిని ప్రశంసించారు.

అభివృద్ధి, సంక్షేమమే టీడీపీ విధానం

పుంగనూరు ఘటనకు బాధ్యత పెద్దిరెడ్డిదే

విశాలాంధ్ర-చల్లపల్లి : అభివృద్ధి, సంక్షేమం అనే పునాదులపై పుట్టిన పార్టీ తెలుగుదేశం అయితే, అవినీతి.. అరాచకాల పునాదులపై పుట్టిన పార్టీ వైసీపీ అని చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావులు విమర్శించారు. సోమవారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు యాత్రలకు, లోకేష్ యువగళం పాదయాత్రకు వస్తున్న ప్రజాస్పందన చూసి వైసీపీకి ఓటమిభయం పట్టుకుందన్నారు. ఈ సమావేశంలో తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి, చల్లపల్లి ఎంపీపీ కోట విజయ రాధిక, ఎంపీటీసీలు కనకమేడల వెంకటరత్నం, పైడిపాములు స్వప్న, రాజులపాటి అంకమ్మ, నేతలు మోర్ల శివ, పరిశె మౌళి తదితరులు పాల్గొన్నారు.

భీమా పరిహారం

విశాలాంధ్ర-చల్లపల్లి : రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తి కుటుంబానికి వైఎస్సార్ భీమా తక్షణ సహాయాన్ని నడకుదురు సర్పంచ్ గొరిపర్తి సురేష్బాబు అందచేశారు. నడకుదురు పంచాయితీ శివారు పాతనడకుదురు గ్రామానికి చెందిన ఆరేపల్లి వెంకటేశ్వరరావు ఇటీవల గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్సపొందుతూ మృతిచెందాడు. మృతునికి ప్రమాద భీమా మంజూరు కాగా, తక్షణసాయం రూ.10వేలను మృతుని భార్య వరలక్ష్మికి సోమవారం సర్పంచ్ సురేష్బాబు అందచేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ సుధాకర్ పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర-చల్లపల్లి : మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలసౌరి నిధులు రూ.10లక్షలతో చల్లపల్లి మండలంపాగోలు దళితవాడలో సీసీ రోడ్డు నిర్మాణపు పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. పాగోలు ఎంపీటీసీ మేకా సత్యనారాయణప్రసాద్(బంగారుబాబు) విజ్ఞప్తి మేరకు ఎంపీ బాలసౌరి నిధులు మంజూరు చేయగా, రెండు దళితవాడలను కలుపుతూ జడ్పీ మెయిన్ రోడ్డు వరకు నూతన రహదారి నిర్మాణం చేపట్టారు. జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, సర్పంచ్ తోట శ్రీనివాసరావు, ఎంపీటీసీ మేకా బంగారుబాబు, హెచర్సీ రాష్ట్ర అధ్యక్షుడు రాజులపాటి శివప్రసాద్లు పూజలు చేసి పనులు ప్రారంభించారు.

మూడు విడతల్లో వాక్సినేషన్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమంలో 0 నుండి ఐదేళ్ళ వయస్సు పిల్లలకు, గర్భిణీలకు వాక్సినేషన్ కార్యక్రమం చేపడుతున్నట్టు జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ 5.0లో భాగంగా సోమవారం స్థానిక భవానిపురం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో కలెక్టర్, ఎమ్మెల్యే, నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి చిన్నారులకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మిషన్ ఇంద్రధనుష్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ప్రతి నెలలో ఆరు రోజులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంతవరకు వాక్సిన్ వేసుకోని వారిని హెడ్ కౌంట్ సర్వేలో ఆశా కార్యకర్తలు గుర్తించిన 2,786 మందిలో ఉన్న 390 మంది గర్భిణీ స్త్రీలకు వాక్సినేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలు వేసుకోని ఐదేళ్ళలోపు పిల్లలు, గర్భిణీలను గుర్తించి వ్యాధి నిరోధక టీకాలు వేయించే జాతీయ ఆరోగ్య మిషన్ ఇంద్రధనుష్ 5.0 కార్యక్రమాన్ని అందరూ సమిష్టిగా విజయవంతం చేయాలన్నారు. నగర మేయర్ మాట్లాడుతూ చిన్నారులకు తప్పనిసరిగా టీకాలు వేయించేలా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఖరీదైన టీకాలను కూడా ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్ డా.ఎంసుహాసిని, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ అమృత, ఆరోగ్య కేంద్ర వైద్యులు డా.డీవీ.వసుంధర, స్థానిక కార్పొరేటర్ షేక్ రెహమతున్నీసా పాల్గొన్నారు.

టీడీపీతో భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-చల్లపల్లి : తెలుగుదేశం పార్టీతోనే అన్నివర్గాల భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచి అధికారాన్ని అందించాలని కృష్ణాజిల్లా తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి, అవనిగడ్డ నియోజకవర్గ అధ్యక్షురాలు బండె వెంకట నాగ కనకదుర్గ కోరారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు మినీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రజలకు, ప్రత్యేకించి మహిళలకు వివరించేలా రూపొందించిన మహాశక్తి ప్రచార కార్యక్రమం చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో సోమవారం జరిగింది. టీడీపీ శ్రేణులు, తెలుగుమహిళా నేతలు ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను అందచేశారు. రచ్చబండ నిర్వహించి మహిళలతో మాట్లాడారు. చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, ఎంపీపీ కోట విజయ రాధిక, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు కనకమేడల వెంకటరత్నం, పైడిపాముల స్వప్న, రాజులపాటి అంకమ్మ, నేతలు బోలెం నాగమణి, యాసం లంకమ్మ, విశ్వనాధపల్లి పాప, బి.కనకదుర్గ, పోతుమర్తి మణి, కొల్లి శిరీష, పరిశె మౌళి, షేక్ నబీఘోరి, గొరిపర్తి సుబ్బారావు, మోర్ల శివ, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

వెలుగు కార్యాలయం వద్ద పురుగుమందు డబ్బాలతో డ్వాక్రా మహిళల ఆందోళన

విశాలాంధ్ర-కంచికచర్ల: గనిఆతుకూరు గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళలు 3 విడుత ఆసరా నిధులు పడక చాలాసార్లు పై అధికారులతో ఈ సమస్యపై చెప్పినప్పటికీ స్పందించకపోవడంతో స్పందనలో అర్జీ పెట్టారు. అయినా సీసీ వీరిని తప్పుదోవ పట్టించిందని న్యాయం జరగట్లేదని బాధతో సోమవారం వెలుగు కార్యాలయం ముందు ధర్నా చేసారు. ఈ విషయమే విసుగు చెంది గత కొన్ని నెలలుగా అధికారులు పట్టించుకోకపోవడంతో పురుగుల మందు డబ్బాతో వచ్చి ధర్నాలో కూర్చున్నారు. పోలీసులు వచ్చి పురుగు మందు బాటిల్స్‌ను తీసుకున్నారు. ఈ విషయంపై వెలుగు పాత సీసీ మాట్లాడుతూ ఇక్కడ మొత్తం 41 గ్రూపులు ఉండగా రెండు విడతలు డబ్బులు పడ్డాయని కొన్ని కారణాల వల్ల మూడో విడత డబ్బులు శ్రీరామ్ గ్రూపుకు ఆసరా డబ్బులు పడలేదని ఆమె తెలిపారు. కేవలం సీసీ వల్లే డబ్బులు పడలేదని ఆవేశంతో డబ్బాలతో వెలుగు కార్యాలయం వద్దకు వచ్చారు. ఈ విషయమై తెలుగు దేశం పార్టీ నాయకుడు కోగంటి బాబు కల్పించుకొని రెండు రోజుల్లోగా వారి గ్రూపునకు డబ్బులు అందేలా చూడాలని ఏ పి యం భాస్కర్ రావుకు తో మాట్లాడి ఆయన హామీ మేరకు ధర్నాను విరమించారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

ఉప్పలపాటి జీవితం ఆదర్శనీయం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): ఉప్పలపాటి జీవితం ఆదర్శనీయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. ఉప్పలపాటి రామచంద్రరాజు, వీర రాఘవమ్మ స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో సీపీఐ 45 డివిజన్ కార్యదర్శి ఉప్పలపాటి శివప్రసాద్ రాజు అధ్యక్షతన నగర కమ్యూనిస్టు పార్టీ యోధుడు, కార్మికోద్యమనేత, మాజీ శాసనసభ్యులు, ఉప్పలపాటి రామచంద్రరాజు 20వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఉప్పలపాటి జీవితం ఉక్కు క్రమశిక్షణతో నిండి ఉందన్నారు. విజయవాడ నగరంలో కమ్యూనిస్టు ఉద్యమం ఉన్నంతకాలం ఉప్పలపాటి చిరస్మరణీయులని కొనియాడారు. విజయవాడ నగర ప్రజల గుండెల్లో తమ్మిన పోతరాజు చలసాని ఈ వెంకటేశ్వరరావు సుబ్బరాజు చిరస్థాయిగా నిలిచారన్నారు. ఉప్పలపాటి ఎమ్మెల్యేగా కౌన్సిలర్‌గా చేసిన సమాజంలో మార్పు కోసం నగరంలో అభివృద్ధి కోసం నిరంతరం ప్రజా సమస్యలపై కృషిచేసి నగర అభివృద్ధికి తోడ్పడ్డారన్నారు. నేటి జగన్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు అందరూ దూడ బసవన్న మాదిరిగా ఉండి, రాజధానిని ముక్కలు చేసిన, అభివృద్ధి కుంటుపడిన, ప్రశ్నించకుండా రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఆందోళన వ్యక్తపరిచారు. తొమ్మిది లక్షల కోట్లు 15 సార్లుగా చేశారని తెలిపారు. నాలుగు నెలల్లో 33,400 కోట్లు అప్పులు చేశారన్నారు. రాజకీయాల్లో మార్పు రావాలని ప్రజలకు మేలు జరిగే రకంగా అనుకూల విధానాలు ఉండాలన్నారు. మార్పు కోసం జరిగే పోరాటాలకు ఉద్యమాలకు ప్రజలందరూ సన్నద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ధోనిపూడి శంకర్, నగర కార్యదర్శి జి కోటేశ్వరరావులు మాట్లాడుతూ విజయవాడ నగర కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు దివంగతనేత ఉప్పలపాటి రామచంద్రరాజు, కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తి కోసం, తన జీవిత చరమాంకం వరకు పాటుపడ్డారన్నారు. రాఘవరాజు, వెంకమ్మ దంపతులకు నాలుగో సంతానమని, రామచంద్రరాజు వారి కుటుంబ సభ్యులందరినీ కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులను చేసి, పార్టీ విస్తరణకు, పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించిన కాలంలో అజ్ఞాతవాసం గడుపుతూనే పార్టీ కార్యకలాపాలను నిర్వహించారన్నారు. పేరులోనే వీరత్వం నింపుకున్న వీర రాఘవమ్మను కులాంతర వివాహం చేసుకున్నారని తెలిపారు. ఉపాధ్యాయురాలైన వీరరాఘవమ్మ రాజుగారికి అన్నింటా వెన్నుదన్నుగా నిలిచారన్నారు. ముఠా కార్మిక సంఘ నాయకులుగా, కార్మిక సాంప్రదాయ హక్కుల కోసం నిరంతరం కృషిచేసి, హక్కులు కల్పించారని తెలిపారు. నగర అభివృద్ధిలో ప్రజాప్రతినిధిగా తన వంతు కృషి చేసి, పలుమార్లు నాటి విజయవాడ పట్టణ పురపాలక సంఘంలో కౌన్సిలర్‌గా పనిచేశారన్నారు. అలాగే 1984-89 సంవత్సరాల కాలంలో పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులుగా పనిచేసి ప్రజల ప్రశంసలు పొందారని, నీతి నిజాయితీకి నిలువుటద్దం, రామచంద్రరాజు కమ్యూనిస్టు శ్రేణులకు ఆదర్శప్రాయుడన్నారు. ముందుగా శాస్త్రీయ నృత్యం చేసిన విద్యార్థులకు, ప్రజానాట్యమండలి గాయకులకు చిరు సన్మానంచేశారు. అనంతరం రామచంద్రరావు వీర రాఘవమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో చీరలు పంపిణీ, దుస్తులు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, కె.వి.భాస్కరరావు, మూవీ సాంబశివరావు, ఏఐటీయూసీ నాయకులు వెంకటసుబ్బయ్య, ప్రజానాట్యమండలి చిన్నం పెంచలయ్య, నాయకులు లంక దుర్గారావు, కె భార్గవ తదితరులు పాల్గొన్నారు.

కార్యదక్షకుడు, నిస్వార్థ నాయకుడు

లంకా గోవిందరాజులు

ప్రథమ వర్ధంతిలో సీపీఐ నేతల నివాళి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): కార్యదక్షకుడు, నిస్వార్థ నాయకుడు, పేదల మనిషి లంకా గోవిందరాజులని సీపీఐ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు మాజీ మేయర్ లంకా గోవిందరాజులు ప్రథమ వర్ధంతి కార్యక్రమం విద్యాధరపురం కబేలాసెంటర్‌లోని తన ఇంటి వద్ద జరిగింది.

ఈ సందర్భంగా శంకర్, కోటేశ్వరరావు మాట్లాడుతూ నగర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా, మేయర్‌గా గోవిందరాజులు తనుకుంటూ ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నారన్నారు. నిత్యం పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ మాలాంటి నాయకులను ఎందరినో తయారు చేశారని గుర్తుచేశారు. అట్టడుగు స్థాయి నుండి వచ్చిన గోవిందరాజులు సేవలను గుర్తించి కమ్యూనిస్టు పార్టీ నగర మేయర్ చేయటంతో నగరాభివృద్ధిలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఈ సందర్భంగా నివాళులర్పించిన వారిలో నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, కార్యదర్శివర్గ సభ్యులు మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు కొట్టు రమణారావు, మహిళా సమైక్య నాయకులు పి. రాణి, ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు ఎస్.కె నజీర్, ఎస్ కే భాష, ఏఐవైఎఫ్ నాయకులు లంకా గోవిందరాజులు, లంకె సాయి, లాల్ మోహన్, మోహన్ కుమార్, శ్రీరామ్ రవి తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ మాఫియా నియంత్రణలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మెడికల్ మాఫియాకు కేరాఫ్‌గా తయారైందని మెడికల్ మాఫియాను నియంత్రించాల్సిన ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అధికారులే లంచాలకు అలవాటుపడి మెడికల్ మాఫియాని పెంచి పోషిస్తున్నారని, అఖిలభారత యువజన సమాఖ్య విజయవాడ నగర అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల భార్గవ్, లంకా గోవిందరాజులు విమర్శించారు. మెడికల్ మాఫియాను నియంత్రించాలని అఖిలభారత యువజన సమాఖ్య విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి, అనంతరం జాయింట్ కలెక్టర్ సంపత్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భార్గవ్, గోవింద రాజులు మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ మాఫియా ఆగడాల రోజురోజుకీ పెచ్చు మీరిపోతున్నాయని, నాసిరకం మందులను ఒకే రకమైన పేర్లతో అక్షరాలు మార్చి పది రూపాయల విలువ చేసే ముందులను వందల రూపాయలకు అమ్మకాలు చేయటం దుర్మార్గం అన్నారు. ఆసుపత్రి యాజమాన్యాలు డాక్టర్లు క్లినిక్లు, స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీల పేర్లతో ప్రజల రక్తాన్ని జలగల్లా పట్టిపీడిస్తున్నాయని అవసరం లేకపోయినా అనేక రకాల టెస్టుల పేర్లతో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వేలాది రూపాయలు దండుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధరల పట్టిక పెట్టాల్సి ఉండగా నిబంధనను కాలరాసి రూ.200 టెస్టును రూ.2 వేలు చేయడం మా దగ్గరే టెస్టులు చేయించుకోవాలి, మా దగ్గరే మందులు కొనాలనే నిబంధనలు పెట్టడం సరికాదన్నారు. మెడికల్ మాఫియా నియంత్రించాలని కోరుతూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు, ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే విధంగా కరపత్రాలు పంపిణీ చేస్తామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ మాఫియా ఆగడాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలొ సహాయ కార్యదర్శిలు లంకె సాయి, ఎస్ లాల్‌మోహన్, కుంజా క్రాంతి కుమార్, సిహెచ్ శ్రీధర్, ఉపాధ్యక్షులు శ్రీరం రవికుమార్, సింగంశెట్టి మోహన్ ప్రసాద్, ఎస్ వెంకటేశ్వరరావు డివిజన్ నాయకులు అంజూరు సూరిబాబు, పిరాజు తదితులు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో విద్యుత్ అధికారులు

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం విద్యుత్ సబ్ స్టేషన్ అధికారులపై కొంతకాలంగా అవినీతి ఆరోపణలు రావడంతో ఏసీబీ అధికారులు నిఘా పెట్టి, ఫిర్యాదుదారుడు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని. ఏఈ జూనియర్ అసిస్టెంట్‌ల నుండి రూ.50 వేలు స్వాధీనం చేసుకున్నారు. ఇబ్రహీంపట్నం ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ. జి. శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ గోపీనాద్ లు అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. వివరాల్లోకి వెళితే మూలపాడు గ్రామానికి చెందిన గుత్తికొండ ప్రవీణ్ అనే వ్యక్తి ఇంటి కనెక్షన్ కొరకు 50వేల రూపాయలు అడిగారని అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారుడు నుండి 50 వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అడిషనల్ ఎస్పీ స్నేహిత, డీఎస్పీలు శ్రీనివాసరావు, శరత్ లు దాడి చేసి నగదుతో సహా పట్టుకున్నారు. పూర్తి సమాచారం కొరకు విచారిస్తున్నారు.

కోర్టు భవనాల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ కోర్టు భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని నందిగామ బార్ అసోసియేషన్ ఏజీపీ మట్టా ప్రసాద్, సీనియర్ న్యాయవాది మన్నెం నారాయణరావు, వాసు బృందం సోమవారం సంబంధిత ఎస్పీ ని కలిసి కోరారు. దీనిపై ఆమె మాట్లాడుతూ ఆగస్టు 30వ తారీకు లోగా కాంట్రాక్టర్ తో మాట్లాడి నిర్మాణ పనులు పూర్తి చేయించడం జరుగుతుందని తెలిపారు. ఎస్పీని న్యాయవాదులు సన్మానించారు.

రేపటి కార్మిక సంఘాల ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న విజయవాడలో కార్మిక, ఉద్యోగ సంఘాలు నిర్వహించ తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. ధర్నా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ సోమవారం తిరువూరులో పట్టణంలో మధిర రోడ్‌లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి నాగులు మీరా మాట్లాడుతూ 9 సంవత్సరాల మోదీ పాలనలో కార్మికుల సమస్యలు ఒక్కటి కూడా పరిష్కారం కాలేదన్నారు. కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలన్న డిమాండ్‌ను బీజేపీ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని విమర్శించారు. స్కీం వర్కర్ల శ్రమలు దోచుకోవటం తప్ప వారిని పర్మినెంట్ చేయలేదన్నారు. కీలక రంగాలతో సహా ప్రతి ప్రభుత్వ రంగ సంస్థను ప్రైవేటీకరిస్తామని మోదీ ప్రభుత్వం ప్రకటించిందని మండిపడ్డారు. పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ఇంకా కొనసాగితే రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తుదారులు తదితర శ్రామికులందరికి తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను నరేంద్ర మోదీ ప్రభుత్వం కాలరాస్తుందని, ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ ప్రభుత్వం నీరుగార్చిందన్నారు. మోదీ ప్రభుత్వం కొనసాగితే ప్రభుత్వ రంగ సంస్థలన్నీ మూతపడి లక్షలాదిమంది ఉద్యోగాలు కోల్పోతారని ,వ్యవసాయం కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి పోయి ఆహార సంక్షోభం వస్తుందని పేర్కొన్నారు. ఆగస్టు 9న జరిగే కార్మిక ఉద్యోగ సంఘాల మహాధర్నాలో ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొనాలని జయప్రదం చేయాలని నాగుల మీరా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ ఉప కార్యదర్శి ఎస్‌కే నాగుల్‌మీరా (కార్పెంటర్), అయినాల ముత్తయ్య, ఎస్కే మస్తాన్, పల్లపు మురళి, బాణాల అశోక్, పాలకుర్తి సునీల్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, సీఐటీయూ నాయకులు ఎస్పీ భద్రం, ఆకుల రవి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'మహా పడావో' జయప్రదానికి బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్) : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 9న కార్మిక సంఘాలు నిర్వహించనున్న 'మహా పడావో' కార్యక్రమాన్ని విజయవంతం కావాలని కోరుతూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం బైక్ ర్యాలీ జరిగింది. 'మోదీ హటావో -దేశ్ కి బచావో', 'క్విట్ మోదీ సేవ్ ఇండియా' అన్న నినాదాలతో ఈ ర్యాలీ మీసాల రాజారావు బ్రిడ్జి నుండి మధురానగర్ సెంటర్ వరకు సాగింది. ఈ ర్యాలీలో ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, ఐ ఎఫ్‌టీయూ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఆగస్టు 9వ తేదీన క్విట్ ఇండియా డే స్ఫూర్తితో ఈ దేశ కార్మిక వర్గం తమ హక్కుల సాధనకు రక్షణకు బలమైన పోరాటాలు సాగించాలని 'మహా పడావో' కార్యక్రమం విజయవాడ నగరంలో పెద్ద ఎత్తున నిర్వహించుట జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం మోదీ అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జరుగుతుంన్నారు. మోదీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి కార్మికుల హక్కులను కాల రాస్తుందని, మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి కార్పొరేట్ వర్గాలకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి మూలి సాంబశివరావు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం చేసిందన్నారు. విభజన హామీలను అమలు చేయకుండా ఉన్న ఒక్క ఉక్కు పరిశ్రమను ప్రైవేటు వ్యక్తులకు అమ్మాలని చూడడం దుర్మార్గమన్నారు. కార్మికులు 900 రోజులుగా పోరాడుతున్న పట్టించుకోవడంలేదని అలాగే రాజధాని విషయంలో సరైన విధానాన్ని అవలంభించకుండా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వంత పాడుతూ గందరగోళపరుస్తున్నారని విమర్శించారు. 9వ తేదిన జరిగే మహా ప్రదర్శన, ధర్నాకు నగరంలోని అన్ని రంగాల కార్మికులు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వియ్యపు. నాగేశ్వరరావు, వీధి విక్రయదారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టు రమణ, ముఠా కార్మిక సంఘం నగర అధ్యక్షులు శ్రీరామచంద్రమూర్తి, భవన నిర్మాణ కార్మిక సంఘం నగర సహాయ కార్యదర్శి చల్లా వెంకటరమణ, రామస్వామి, ఏఐవైఎఫ్ నాయకులు లంకా గోవిందరాజులు, లంకె సాయి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు ఐఎఫ్‌టీయూ నాయకులు రామకృష్ణ, ఐఎఫ్‌టీయూ నాయకులు రవిచంద్ర, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి ధర్నా జయప్రదం చేయండి

9వ తేదీన జరిగే కార్మిక సంఘాల ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా చిట్టినగర్ సెంటర్ వద్ద విజయవాడ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ కార్నర్ మీటింగ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చర్ల రామస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ కార్మికులకు నిలువ నీడ కూడా లేకుండా చేయడానికి 44 కార్మిక చట్టాలను తీసివేసి 4 కోడ్‌లుగా మార్చారని మండిపడ్డారు. దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య ఐక్యత లేకుండా మోదీ ప్రభుత్వం దుష్ట పాలన చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బీజేపీకి వంతపాడుతుందని ఆరోపించారు. కార్మికుల సంక్షేమ బోర్డులోని సొమ్మును ఇతర అవసరాలకు మళ్లించి కార్మికుల కష్టజీవులతో చెలగాటము ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 32 వేల క్లెయిమ్స్ పెండింగ్లో ఉన్నాయని భవనిర్మాణ ముడి సరుకుల ధరలను విపరీతముగా పెంచి కార్మికులకు పని లేకుండా చేస్తుందని తెలిపారు. నాలుగేళ్లలో 32 మంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. యూనియన్ నగర కార్యదర్శి సీహెచ్‌వీ. రమణ మాట్లాడుతూ ఇసుక సిమెంట్ ధరలు ఆకాశాన్నటుతున్నాయని, సామాన్య మానవుడు నివసించడానికి ఇల్లు నిర్మించి కోలేని పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్నవాటిని బడా బాబులకు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులు మారాలన్నారు. కార్మిక సంఘాలు అన్ని ఏకమై 9వ తేదీన అలంకార్ సెంటర్లో నిర్వహిస్తున్న ధర్నాలో భవన నిర్మాణ కార్మికులందరూ పనులు నిలుపుదల చేసి ఆ కార్యక్రమానికి హాజరై ధర్నాని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి పోగు ప్రభుదాస్, చర్ల రామ్మోహన్, బర్రె శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

10న విద్యుత్ కార్మికుల సమ్మె జయప్రదం చేయండి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-విజయవాడ : ఏపీ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న 40 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను బేషరతుగా పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్.వెంకట సుబ్బయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక దాసరి భవన్‌లో సోమవారం ఎన్టీఆర్ జిల్లా ఏఐటీయూసీ నాయకుల సమావేశం జిల్లా కన్వీనర్ వియ్యపు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 404 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు విద్యుత్ రంగంలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయకపోవడం అత్యంత దుర్మార్గం అన్నారు. వారికి చట్ట ప్రకారంగా రావలసిన సౌకర్యాలు కల్పించకపోవడం కాంట్రాక్ట్ కార్మికుల పట్ల అమానుషంగా ప్రవర్తించడం దారుణం అన్నారు. తీవ్రమైన పని ఒత్తిడి వల్ల కార్మికులు అనేకమంది విద్యుత్ స్తంభాలపైనే కాకులు గద్దల మాదిరి ప్రాణాలు వదులుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారికి రక్షణ కల్పించడంలో విద్యుత్ శాఖ అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. విద్యుత్ కార్మికులు ఈనెల 10వ తేదీ నుండి చేపట్టిన సమ్మెను కార్మిక వర్గం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశానికి అధ్యక్షత వహించిన నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ రంగంలోని అనుబంధ కార్మిక సంఘాలు ప్రత్యక్ష కార్యచరణలో విద్యుత్ కార్మికులకు మద్దతుగా పాల్గొంటారని తెలిపారు. కార్మికులు ఐక్యంగా పట్టుదలగా పోరాడాలని ఇందుకు ఎన్టీఆర్ జిల్లా ఏఐటీయూసీ కార్మికులకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి మూలి. సాంబశివరావు, ముఠావర్కర్ యూనియన్ అధ్యక్షులు సోఫా శ్రీరామచంద్రమూర్తి, హాకర్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కొట్టు రమణ తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ ఆశయాలను కొనసాగించాలి

విశాలాంధ్ర-విజయవాడ : ప్రజాకవి గద్దర్ ఆశయాలను రచయితలు కళాకారులు కొనసాగించాలని, ఆయన అకాల మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని రచయితలు అన్నారు. గద్దర సంతాప కార్యక్రమం సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద నిర్వహించారు. అభ్యుదయ రచయితల సంఘం (అరసం) , విప్లవ రచయితల సంఘం (విరసం), బహుజన రచయితల సంఘం , దళిత మహాసభ ప్రతినిధులు పాల్గొని గద్దర్ ను స్మరించుకుంటూ కవితలు పాటలు ఆలపించారు. తంగిరాల సోనీ, పరుచూరి అజయ్ కుమార్ , అరసవిల్లి కృష్ణ, గద్దం విజయరావు, మోతుకూరి అరుణకుమార్, టీ కృష్ణ, ఎమ్ వేణుగోపాల్,అర్ శేషగిరి, ఎమ్. రాజారత్నం తదితరులు పాల్గొన్నారు. సందర్భాన్ని బట్టి సమస్యల పై అప్పటికప్పుడు పాటలు కవితలు ఆలపిస్తూ గజ్జె కట్టి గళం వినిపించేవారని, దోపిడీ అసమానతలు ఉన్నంత వరకు మార్క్స్ లెనిన్ సిద్ధాంతం ఉంటుందని జనం గుండెల్లో శ్రీ శ్రీ తో పాటుగా గద్దర్‌కు కూడా స్థానం ఉంటుందని కొనియాడారు.

గద్దర్‌కు నివాళులు

విశాలాంధ్ర-విజయవాడ : ప్రజావాగ్గేయకారుడు,ప్రజా యుద్ధ నౌక గద్దర్‌కు నివాళులర్పిస్తూ సమత సేవా సమితి, రంగం టీం, ఆంధ్రప్రదేశ్ జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో గాంధీనగర్ లేపాక్షి సెంటర్లో గోళ్ల నారాయణ రావుఅధ్యక్షతన కళాకారులు నగర ప్రముఖులు నివాళులర్పించారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రజా గాయకుడుగా గొప్ప పోరాట పటిమ చూపించిన మహోన్నత వ్యక్తి గద్దరని కొనియాడారు. కార్యక్రమంలో జస్టిస్ జడ శ్రావణ్ కుమార్ పిన్నమనేని మురళీకృష్ణ చింత వెంకటేశ్వర్లు నగర మాజీ మేయర్ తాడి శకుంతల రెల్లి సంఘం నాయకులు శీలం నాగేంద్ర పేరుపోగు వెంకటేశ్వరరావు కాలే పుల్లారావు తెలుగు కళా సమితి చింతకాయల చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు. రంగం రాజేష్ ముత్యాల పరమేష్ ఆరవ రమేష్ ఆటా పాటతో గద్దర్‌కు నివాళులర్పించారు.

డ్వాక్రా సంఘాలకు గొర్రెలు, మేకలు పంపిణీ

విశాలాంధ్ర-ఎ.కొండూరు : మండల కేంద్రమైన ఎ.కొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం మండల చైతన్య మహిళా సమైక్య ఆధ్వర్యంలో స్వయం సహాయక సభ్యులకు ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి చెన్నారావు జడ్పిటిసి సభ్యులు భూక్యా గనియా, ఎంపీడీవో కే ఏ ఎస్ రవికాంత్ కలిసి గొర్రెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వల్లంపట్ల, కంభంపాడు, అట్ల ప్రగడ, ఎ.కొండూరు,ఎ.కొండూరు తండా గ్రామాల్లోని స్వయం సహాయక సభ్యులు వారి జీవనోపాదులను పెంపొందించుకోవడానికి గాను 8 యూనిట్ల మేక పిల్లలను 2 యూనిట్ల గొర్రె పిల్లలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.వీటి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సిహెచ్.వెంకటేశ్వర్లు, ఏపీఎం ఆర్.సత్యం,పశు వైద్యాధికారి భరత్, డిపిఎం.శోభారాణి, రాజేష్ ఖన్నా, సీసీలు, బుక్ కీపర్లు, అకౌంటెంట్లు, ఆపరేటర్లు, వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

రూ.40 లక్షలతో సీసీ రోడ్లు

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : గత ఎన్నికల సమయంలో మూలపాడు గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్రామ సర్పంచ్ చింతల భూలక్ష్మి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి ల ఆధ్వర్యంలో 40 లక్షల రూపాయల జిల్లా పరిషత్తు నిధులతో సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, సర్పంచ్ భూలక్ష్మి లు మాట్లాడుతూ త్రిలోచనాపురం కాలనీ, మరియు మూలపాడు గ్రామ మహిళలు రోడ్లకు సంబంధించి సమస్యను ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ దృష్టికి తేవడం జరిగిందని, ఎమ్మెల్యే సత్వరమే సమస్యను పరిష్కరించే దిశగా అడుగు వేయాలని సూచించడం జరిగిందని, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వెంటనే రూ.40 లక్షల జెడ్పీ నిధులను కేటాయించి, 800 మీటర్ల పైగా సిసి రోడ్లను నిర్మిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాంబశివరావు, ఎంపీటీసీ గొట్టుముక్కల పోతురాజు, వార్డు మెంబర్ నక్క శివరామకృష్ణ, వైసిపి నాయకులు గరికపాటి రాంబాబు, చింతల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం మండలం పెనుగొలను ప్రాథమిక బీసీ.పాఠశాలలో సోమవారం జాతీయగీత రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఠాగూర్ కు గీతాంజలి కావ్యానికి సాహిత్యంలో నోబెల్ బహుమతి లభించిందని, నవల, నాటక రచయిత, తత్వవేత్త, స్వర కర్త, సంఘసంస్కర్త, చిత్రకారుడు, భాషా, వ్యాకరణ వేత్తగా పేరు గడిచారని పాఠశాల హెచ్‌ఎం. యలగందుల. శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. రవికుమార్, పాఠశాల సిబ్బంది కుంచం. వెంకట్రావమ్మ, సాయి బాబా సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమం

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనుములంక గ్రామం నుండి 15 మంది గ్రామస్తులు కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నామని, ఆర్థిక సహాయం చేయాలని, కిడ్నీ బాధితులకు ఉచితంగా మందులు సరఫరా చేయాలని, క్రియేటిన్ లేని మంచినీటి సరఫరా చేయాలని, భాధితులందరికి అందరికీ సామాజిక పింఛన్లు మంజూరు అర్జీ ఇచ్చారు

ఇరు వర్గాలు పరస్పర దాడులు - కేసు నమోదు

విశాలాంధ్ర-వీరులపాడు: పాత కక్షలు నేపథ్యంలో ఇరు వర్గాలు పరస్పర దాడులు చేసుకుంటూ ఘర్షణ పడ్డ ఘటన వీరులపాడు మండలం జగన్నాధపురం గ్రామంలో జరిగినది. ఎస్సై మహాలక్ష్మడు కథనం మేరకు పాత కక్షలతో జగన్నాధపురం గ్రామానికి చెందిన ఇరువర్గాలు ఆదివారం గొడవ పడటంతో ఇరుపక్షాలకు చెందిన ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇరు వర్గాలకు చెందిన 16 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహాలక్ష్మడు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కంచికచర్ల : ఈనెల 5వ తేదీ శనివారం ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి గ్రామానికి చెందిన గోపీచంద్ అనే వ్యక్తి నందిగామ వైపు వెళుతున్న క్రమంలో మండలంలోని కీసర గ్రామ శివారు ఎలమంచిలి కోల్డ్ స్టోరేజ్ వద్ద జాతీయ రహదారిపై ఆగి ఉన్న కోళ్ల బండిని ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. గోపీచంద్ తలకు బలమైన గాయం కావడంతో చికిత్స నిమిత్తం విజయవాడ హాస్పిటల్ కు తరలించగా సోమవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ పిళ్ళా సత్య వెంకట సుబ్రహ్మణ్యం తెలిపారు. జరిగిన ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఆరోగ్య కేంద్రంలో మిషన్ ఇంద్రధనస్సు

విశాలాంధ్ర-వీరులపాడు: వివిధ అనారోగ్యాల నుంచి విముక్తిని కల్పించేందుకు టీకాలు అందించే "మిషన్ ఇంద్రధనస్సు" కార్యక్రమాన్ని ఎంపీపీ కోటేరు లక్ష్మి సోమవారం ప్రారంభించారు. మండల కేంద్రం వీరులపాడు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ మహిళలకు, చిన్నారులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటివరకు విధిగా టీకాలు వేస్తున్నప్పటికీ ఇప్పటివరకు టీకాలు వేయించుకోని గర్భిణీ స్త్రీలు, పసిపిల్లలకు ఈ కార్యక్రమంలో భాగంగా టీకాలు వేసుకునేలా ఆరోగ్య సిబ్బంది చూడాలని వారికి సూచించారు.వైద్యులు దీపీక, గౌతమ్ లు మాట్లాడుతూ టీకాలు తీసుకోవడం వలన గర్భిణీ స్త్రీలు, చిన్నారులకు క్షయ, పోలియో, ధనుర్వాతం, తట్టు, తో పాటు పలు రకాల వైరస్ వ్యాధులు దరి చేరవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టీఆర్‌జిల్లా, విజయవాడ, కొప్పులవారి వీధి, వించిపేట, డోర్‌నెం :8-14-13బి, నివాసినైనా **సల్మాబేగం, తండ్రి షేక్‌అబ్దుల్ సత్తార్‌కు** సంబంధించిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం **:H3347534 తేది : 13-03-2009** హైదరాబాద్ పాస్‌పోర్టు ఆఫీసునుండి జారీ చేయబడినది. **ది.25-07-2023**నాడు మా ఇంటి వద్ద నుండి సూర్యారావుపేటలోని సివిల్ కోర్టుకు మధ్యలో జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా మార్గ మధ్యలో పోయినది. ఎవరికైనా దొరికినచో పై అడ్రస్‌కు గానీ, లేదా ఈ క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు. సెల్ :**9290685510**

ప్రకటన

నా క్లయింటు అయిన శ్రీ**పెరుమాళ్ళ గుర్నాథం తండ్రి (లేటు) పాండురంగారావు ది.05-08-2023**వతేది **శనివారం ఉదయం 10గం॥లకు** తన ఇంటి నుండి అనగా కృష్ణలంక నుండి సత్యనారాయణపురం శివాలయం వద్దకు తన ఒరిజినల్ **సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం : 5997/2004ను** కవరులో పెట్టి పోటోస్టాటో నిమిత్తం తెచ్చినారు. అక్కడ పోటోస్టాట్ కోసం చూడగా తన డాక్యుమెంట్ కనబడలేదు. ఈ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినయెడల ఈ దిగువ తెలిపిన అడ్రస్సుకు అందించగలరని కోరుచున్నాము. అట్లు కాక సదరు డాక్యుమెంటును ఎవరైన దుర్వినియోగపరచిన యెడల నా క్లయింటు తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు అగుదురు అని ఇందుమూలంగా తెలియచేయటమైనది.

P.V.Amarnath B.A., M.L
Advocate.
D.no: 26-13-18, SBI ATM Up Strairs,
Sanyasai Raju Street, Gandhinagar,
Vijayawada -3, Cell : 8977196057

బ్యాక్‌ల్యాగ్ పోస్టులతో డాక్టరేట్ పొందిన భారతికి ఉద్యోగ అవకాశం కల్పించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన కులం ఎరుకుల కులం అటువంటి దానిలో పుట్టిన నిరుపేద సాకే భారతి జాతీయ స్థాయిలో డాక్టరేట్ ద్వారా గుర్తింపు తీసుకువచ్చినందుకు ఎరుకుల హక్కుల పరిరక్షణ సమితి తరుపున అభినందనలు తెలుపుతున్నామని వ్యవస్థాపక అధ్యక్షులు కె.బి.శంకరయ్య తెలిపారు. సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన తెగలు కన్నా తాము చాలా నిరుపేద వర్గానికి చెందినవారనామన్నారు. అటువంటి కులంలో ఉన్న సాకే భారతి కుటుంబ పరిస్థితి బాగా లేకపోయినా కనీసం ఒక పూట కూడా తినలేని పరిస్థితిలో ఉన్న కూడా చదువుపై మక్కువతో అనేక కష్టాలు పడి డాక్టరేట్ సాధించిందన్నారు. అటువంటి అమెను చూసి మరింత మంది చదువుకోవాలని ముందుకు రావాలి అంటే భారతిని ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలన్నారు. అనంతపూర్ జిల్లాలో ఉన్న శ్రీకృష్ణదేవరాయల యూనివర్సిటీలో ఎస్సీ,ఎస్టీ బ్యాక్‌ల్యాగ్ పోస్టు కింద కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం ఖాళీగా ఉందని ప్రభుత్వం దాన్ని ప్రత్యేక జీవో ద్వారా అమెకు కల్పించాలన్నారు. వెనుకబడినటువంటి కులంలో అనేక కష్టాలు కూడా ఎదుర్కొని డాక్టరేట్ సాధించిన అమెకు ఉద్యోగానికి కేటాయించాలన్నారు.ఎస్టీ కమిషన్ చైర్మన్ శంకర్‌రావును నగరంలో కలిసి వినతి పత్రం అందజేశామన్నారు.దానికి ఆయన సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రితో మాట్లాడి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు.అనంతరం డా.సాకే భారతి మాట్లాడుతూ తాను నిరుపేద ఎరుకుల కుటుంబంలో పుట్టి అనేక అష్ట కష్టాలు పడి పీహెచ్డీ కెమిస్ట్రీ విభాగంలో డాక్టరేట్ సాధించానన్నారు.మా ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలంటే నా చదువుకి తగ్గట్టుగా ఉద్యోగం కల్పించాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు.ఈ సమావేశంలో,శివప్రసాద్, (సాకే భారతి భర్త),దేవరకొండ విజయ్ కుమార్,సాకే సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీసీ మండల్ డే...

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు కృషి చేసిన బిందేశ్వరి ప్రసాద్(బీపీ)మండల్ బీసీలకు ఆరాధ్య దైవం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గా నరేష్ అన్నారు.బిపి మండల్ ఆగస్టు 7వ తేదీన బీసీల కోసం27శాతం రిజర్వేషన్లు సాధించిన సందర్భంగా గాంధీనగర్ లోని ప్రెస్‌క్లబ్‌లో మండల్ డే నిర్వహించుకున్నారు. ముందుగా బిపి మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం నరేష్ మాట్లాడుతూ బిపి మండల్ పోరాటాలతోనే బీసీలకు 27శాతం రిజర్వేషన్లు వచ్చాయన్నారు.ఆయన చూపిన బాటలోనే జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అర్.కృష్ణయ్య పయనిస్తూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పోరాడుతున్నారన్నారు. మండల్ రాజకీయం,విద్య,వైద్యం తదితర రంగాలలో వెనుకబాటుకు గురైన బీసీల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు.కమిషన్ ఏర్పాటుకు కీలక పాత్ర పోషించారని, ఇందుకోసం 40 సిఫార్సులను చేశారని గుర్తు చేశారు.బీసీల ఐక్యత చాటాలని బీసీలకు పలువురు బీసీ సంఘం నేతలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం చంద్రశేఖర్ (నాని),మెండు జ్యోతి,,కిరణ్,,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎలక్ట్రోస్టీల్ సమాపక ఉత్సవం

విశాలాంధ్ర-విజయవాడ: భారతదేశంలో డక్టైల్ ఐరన్ పైప్స్, ఫిట్టింగ్స్ ఉత్పత్తిలో ప్రముఖ సంస్థ ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్స్ లిమిటెడ్ (ఈసీఎల్), తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి రూరల్, తొండమనాడు గ్రామం, జిల్లా పరిషత్ (జెడ్పి) హైస్కూల్‌లో 6 నుంచి 9వ తరగతి వరకూ 257 మంది విద్యార్థులకి జూన్ 2022 నుంచి ఏప్రిల్ 2023 వరకూ కంప్యూటర్ లిటరసీ ప్రోగ్రాములు నిర్వహించింది. ఎలక్ట్రోస్టీల్ శ్రీకాళహస్తి వర్క్స్ తన సీఎస్ఆర్ చర్యల క్రింద ఈ చొరవని చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా, ఈసీఎల్ ఒక సమాపక ఉత్సవాన్ని నిర్వహించి, విద్యార్థులు సాధించిన విజయానికి వారిని సన్మానించింది. ఈ సందర్భంగా జరిగిన వేడుకలో పండుగ వాతావరణం నెలకొంది. ఎలక్ట్రోస్టీల్ ఈ వేడుకకి తిరుపతి జిల్లా, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సురేష్‌ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించింది. విద్యార్థులు వారి ఐటి వృత్తి ప్రయత్నాలని కొనసాగించడానికిగాను వారి పాఠశాలలో కంప్యూటర్ మౌలిక సౌకర్యాలని కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

నీటి విడుదల చేసిన ఎమ్మెల్యే మొండితోక

విశాలాంధ్ర- కంచికచర్ల: మున్నలూరు పంపింగ్ స్కీం మోటార్లు ఆన్ చేసి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు రైతు సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా వైయస్ జగన్ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. కంచికచర్ల మండలంలోని మున్నలూరు గ్రామంలో శ్రీ సంగమేశ్వర స్వామి పంపింగ్ స్కీం విద్యుత్ మోటార్లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సోమవారం ఆన్ చేసి పంట పొలాలకు సాగునీటిని విడుదల చేశారు. అనంతరం గ్రామ రైతులతో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పలు విషయాలపై కొద్దిసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సంగమేశ్వర స్వామి పంపింగ్ స్కీం ద్వారా మున్నలూరు, మొగులూరు, కునికినపాడు గ్రామాల పరిధిలో గల సుమారు 700 ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. రైతులు సక్రమంగా నీటి వాటాను వినియోగించు కొని పంటలను కాపాడుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు:0 చేస్తుందని గుర్తు చేశారు. రైతుకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుందన్నారు. వైయస్ జగన్ ప్రభుత్వంలో రైతులంతా సంతోషంగా ఉన్నారని, గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు రైతులకు మేలైన సేవలు అందిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధు లు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఎక్సెల్ ప్లాంట్‌ను పరిశీలించిన కమిషనర్ దినకర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అభివృద్ధి చెందుతున్న సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్‌ను సోమవారం నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. పార్కింగ్ ఫ్లోరింగ్ రాళ్ళను ఎంట్రెన్స్ గేటు దగ్గర ఏర్పాటు చేయాలనీ, ఎక్సెల్ ప్లాంట్‌కు రోజుకు ఎంత చెత్త వస్తున్నదీ కంప్యూటర్ రూమ్‌లోని సిస్టమ్‌లో తనిఖీ చేశారు. ప్లాంట్ ఆవరణలోని ట్రీ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్, టౌన్‌ప్లానింగ్ సెక్షన్ స్క్రాప్, స్క్రాప్ ఫ్లేసింగ్ యూనిట్, ఆఫీసు బిల్డింగ్, మాట్రేస్స్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్, సీ అండ్ డీ వేస్ట్ రీసైక్లింగ్ యూనిట్, వెహికల్ పార్కింగ్ వంటి ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా వేసిన రోడ్డును వాటర్ ట్యాంక్ ద్వారా నీళ్ళు పోయాలన్నారు. ప్లాంట్ ఆవరణలో జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంలో ప్లాంట్ ఆవరణలో ఆహ్లాదకరంగా ఇండస్ట్రియల్ వాతావరణం ఉండే విధంగా పూర్తి స్థాయిలో పచ్చదనం పెంపొందించే విధంగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఉద్యానవన అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో అదనపు కమీషనర్ కేవీ.సత్యవతి, ఈఈ ఏ.ఎస్.ఎన్ ప్రసాద్,, ఏడీహెచ్.శ్రీనివాసు, శానిటరీ ఇనస్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రగ్స్‌ని సమూలంగా రూపుమాపుదాం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా కళాశాల స్థాయిలో యాజమాన్యాలు, ప్రిన్సిపల్స్ గట్టి నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నివారణపై సోమవారం కలెక్టర్ పోలీస్, కళాశాలల ప్రిన్సిపల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ ఫ్రీ స్టేట్‌గా మార్చాలనే లక్ష్యం మేరకు జిల్లాలో డ్రగ్స్‌ను సమూలంగా రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రగ్స్ సంస్కృతి వ్యాప్తి చెందకుండా తొలి దశలోనే అరికట్టాలని, కళాశాల మేనేజిమెంట్ యువత డ్రగ్స్ వాడకంపై కఠినంగా వ్యవహరించాలని, ముఖ్యంగా ఆలస్యంగా వస్తున్న విద్యార్థులు, గైరుహాజరు అవుతున్న, నిరుత్సహంగా ఉన్న వారిని గుర్తించాలన్నారు. డ్రగ్స్ వాడుతున్న లక్షణాలున్నవారి ప్రవర్తన ఇతరులతో పోలిస్తే ప్రత్యేకంగా ఉంటుందని, అలాంటి వారిని విచారిస్తే డ్రగ్స్ సరఫరాకు సంబంధించిన విషయాలు తెలుసుకోవచ్చన్నారు. ప్రత్యేక నిఘా బృందాలు ఏ సమయంలోనైనా తనిఖీలు నిర్వహిస్తాయనే విషయాన్ని విద్యార్థులకు తెలపటం ద్వారా వారిలో భయం కలుగుతుందన్నారు. డ్రగ్స్ అవేర్నెస్‌పై టోల్ ఫ్రీ నెంబర్ 14500తో కూడిన హెచ్చరిక, అవగాహన బోర్డులు, డ్రగ్స్ సరఫరా, వినియోగించే వారి వివరాలు తెలిస్తే సమాచారం అందించేందుకు వీలుగా ప్రతి కళాశాల వద్ద ఫిర్యాదుల పెట్టె ఉంచాలని కళాశాల ప్రిన్సిపల్స్, యాజమాన్యాలను ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్ అడిషనల్ ఎస్పీ కేవీఆర్కే ప్రసాద్, సీసీఆర్బీ ఏసీపీ కే.వెంకటేశ్వరరావు, జిల్లా యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్.రాము, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్, నలంద, లయోలా కళాశాల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

పగడ్బందీగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

ఆరోగ్య కరమైన సమాజం కోసం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని జాతీయ నులిపిరుగుల నివారణ అవగాహన వాల్‌పోస్టర్‌ను కలెక్టర్ సోమవారం ఆవిష్కరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 10, 17వ తేదీల్లో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించి జిల్లాలో 1 నుంచి 19ఏళ్ళ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ప్రైవేటు పా ఠశాలలు, ఉన్నత విద్యాలయాలు, కళాశాలలు, గురుకుల పాఠశాలలు, బడి బయట ఉన్న పిల్లలకు ఆల్‌బెండ్‌జోల్ మాత్రలు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నులి పురుగులతో బదపడే చిన్నారులు పోషకాహార లోపం, రక్తహీనత, బలహీనంగా ఉండి శారీరక, మానసిక ఎదుగుదలత లోపాలను కలిగి ఉంటారని తెలిపారు. మహిళా శిశు సంక్షేమం, విద్యా, డీఆర్‌డీఏ, జెడ్పీ, మున్సిపల్, గ్రామీణ నీటి సరఫరా శాఖ, వసతి గృహాల అధికారులు సమన్వయంతో వంద శాతం కార్యక్రమం అమలు చేసేలా చూడాలన్నారు. మధ్యాహ్నం ఆహారం తీసుకున్న తర్వాత ఏడాది నిండిన పిల్లలకు మాత్రలు, రెండేళ్ళు నుంచి 19ఏళ్ళ పిల్లలకు ఒక మాత్ర ఆల్బెండజోల్ 400 ఎంజీ మాత్రలు చప్పరించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈవో సీవీ.రేణుక, డీఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని, ఐసీడీఎస్ పీడీ జీ.ఉమాదేవి, డీసీహెచ్ఎస్ డా.స్వప్న పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు పరిష్కారం చూపాలి

స్పందనలో వచ్చిన అర్జీలకు సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సోమవరం కలెక్టర్ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్పందన వినతుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్పందనలో స్వీకరించే ప్రతి అర్జీని నిర్ణత గడువులోగా పరిష్కారం చూపాలని, పరిష్కారం కాని వాటికే తగిన కారణాలు తెలపాలన్నారు. ఎక్కువగా నమోదవుతున్న వినతులను, అంశాలను ప్రాంతాల వారీగా విశ్లేషించుకుని భవిష్యత్తులో సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ దరఖాస్తులను సమీక్షించి పరిష్కరించాలని, స్పందనలో కాకుండా జగనన్నకు చెబుదాం 1902 కాల్ సెంటర్, ఆన్‌లైన్ ద్వారా వచ్చే అర్జీలను కూడా పరిశీలించి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో కే.మోహన్‌కుమార్; డీఆర్‌డీఏ పీడీ కే.శ్రీనివాస్, వైద్యా ఆరోగ్య శాఖాధికారి ఎం.సుహాసిని, డీఈవో సీవీ.రేణుక, డ్వామా పీడీ జే.సునీత, అగ్రికల్చరల్ జేడీ ఎస్.నాగమణిమ్మ, హౌసింగ్ పీడీ రజనీకుమారి, ఉద్యాన శాఖ ఏడీ బాలాజీ కుమార్ పాల్గొన్నారు.

భారీ వర్షాలతో రక్షిత మంచి నీటి సరఫరాకు ముప్పు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరదలకు మున్నేరు ఉపనది పొంగిపొర్లి పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయతీ రక్షిత మంచినీటి సరఫరా పథకానికి తీవ్రమైన ముప్పు వాటిల్లింది. మున్నేరులో ఏటి అవతల నుండి ఇవతల ఒడ్డున ఉన్న రక్షిత మంచినీటి పథకానికి వచ్చే పైపులైన్ కొట్టుకుపోయింది... ఈ పథకాన్ని పునరుద్ధరించడానికి పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, వేల్పుల పద్మ కుమారి, కార్యదర్శి శ్యామ్ కుమార్ లు తీవ్రంగా కృషి చేస్తున్నారు. దాదాపు 7, 8 అడుగులు ఉన్న నీటిలో ప్రవాహాన్ని దారి మళ్ళించి, ఎట్టకే లకు పైప్ లైన్ దెబ్బతిన్న ప్రదేశాన్ని గుర్తించారు.. మూడు రోజులుగా ఐదారు ట్రాక్టర్ ఇంజన్లతో నీటిని తోడుతూ పైప్ లైన్ వేసేందుకు కృషి చేస్తున్నారు. రాత్రి పగళ్ళ గత మూడు రోజులుగా చేస్తున్న కృషి ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చింది... ఈ సందర్భంగా సర్పంచ్ వేల్పుల పద్మకుమారి మాట్లాడుతూ ప్రియతమ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వర్యులు సామినేని ఉదయభాను సహకారంతో వారి సూచనలు మేరకు మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నామని చెప్పారు.. మరో రెండు రోజుల్లో మంచినీటిని గ్రామ ప్రజలకు అందజేయడం జరుగుతుందని ఆమె చెప్పారు. ఇప్పటికే యుద్ధ ప్రాతిపదిక మీద తూర్పు బజారుకు వెళ్లే మంచినీటి పథకాన్ని పునరుద్ధరించి నీళ్ల ఇవ్వటం జరుగుతున్నదని ఆమె అన్నారు... గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ల ద్వారా పగలు రాత్రి అనకుండా ప్రజలకు మంచినీటి అవసరాలను తీర్చడం జరిగిందని ఆమె చెప్పారు.. ప్రజలు ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకొని తమకు సహకారం అందిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు..... వరద నీటికి కొట్టుకు వచ్చిన వృక్షాలను కూడా కాజ్వే పై వెంటనే తొలగించి రోడ్డు మార్గాన్ని కూడా పునరుద్ధరించడం జరిగిందని ఆమె చెప్పారు.. వరద విపత్తును ఎదుర్కోవడంలో గ్రామపంచాయతీ సిబ్బంది అధికారులు ప్రజలు చిత్తశుద్ధితో పనిచేశారని ఆమె తెలిపారు... కష్టకాలంలో రాజకీయాలకతీతంగా పనిచేసిన గ్రామ ప్రజలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు..

శనగపాడు 2 కాలువల్లో సిల్ట్ తీత

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండలం లోని శనగపాడు-2 కాలువలో 7.3 నుంచి 9.9 దాకా సిల్ట్ తీసే కార్యక్రమాన్ని ఎస్ ఎస్ పి.డి. ఈ.రాంబాబు తో కలిసిసోమవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన పెనుగంచిప్రోలు జడ్పిటిసి సభ్యురాలు పూట్ల.నాగమణి. వారితో పాటు మండల వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు , తోటచర్ల సర్పంచ్ కునుకుంట్ల రాములమ్మ , వెంకటాపురం సర్పంచ్ కూచి నరసయ్య , నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నరెడ్ల కిషోర్ , లిఫ్ట్ చైర్మన్ పొన్నం వెంకటేశ్వరావు , తోటచర్ల సొసైటీ అధ్యక్షులు కునుగుంట్లశ్రీనివాసరావు,ముండ్లపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు కూచి విష్ణు , ఇరిగేషన్ జె ఇ గోపాల్.మరియు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

మట్టిఖర్చులకు రూ.10 వేలు ఇచ్చిన సర్పంచ్ వేల్పుల

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలులోని 2వ వార్డులో తాటి శ్రీనివాసరావు గుండెపోటుతో సోమవారం మరణించగా వైయస్సార్ భీమ కింద మట్టి ఖర్చులు నిమిత్తం 10. 000రూపాయలను మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల.పద్మ కుమారి. అందించటం జరిగినది. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ వేల్పుల మాధవి ఎంపీటీసీ సభ్యురాలు జంగం వీరమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉపయోగాలను తెలుసుకోవాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : స్పోర్ట్స్ వల్ల ఉపయోగాలు తెలుసుకోవాలని కమ్మిలి సాయి బాబ విద్యార్థులకు సూచించారు. భారతీయ జీవిత భీమా సంస్థ దక్షణ మండల ఆర్గనైజేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ వర్కర్స్ ఆద్వర్యంలో మోపిదేవి జిల్లా పరిషత్ హై స్కూల్ లో సోమవారం రాష్ట్రపతి అవార్డు గ్రహీత మరియు స్పోర్ట్స్ కోచింగ్ ఫౌండేషన్ ఫౌండర్ కమ్మిలి సాయిబాబ అన్నారు. ఈ సందర్భంగా పాటశాల విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ యొక్క ఆవశ్యకతనుస్పోర్ట్స్ వల్ల ఉపయోగాలను వివరించారు. సాయి బాబు నిర్వహించిన స్పోర్ట్స్ , క్విజ్ కార్యక్రమాల్లో విజేతలు అయిన విజేతలను సాయిబాబ, ప్రధాన ఉపాధ్యాయురాలు జయంతిల చేతలు మీదుగా స్పోర్ట్స్ పరికరాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు గాబ్రేల్ , ఉపాధ్యాయబృందం, భారతీయ జీవిత భీమా సంస్థ దక్షణ మండల నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ వర్కర్స్ కౌన్సిల్ మెంబర్ అద్దంకి సాంబ శివరావు తదితరులు పాల్గొన్నారు.

సంతృప్తికర పరిష్కారాలను అందించండి

నగర మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు సంతృప్తికర పరిష్కారాలు అందించాలని, సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం నిర్వహించిన స్పందనలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని ఆదేశించారు. సచివాలయాల స్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలను సంబంధిత కార్యదర్శులు మాత్రమే పరిష్కరించాలని, సంబంధిత వీఎంసీ విభాగం అధికారి, సచివాలయ కార్యదర్శి నేరుగా ఫిర్యాదుదారుని కలిసి శాశ్వత పరిష్కారం చూపి సమస్య పునరావృతం కాకుండా కృషి చేయాలని సూచించారు. స్పందన వేదికలో అందించే ఫిర్యాదుల సంఖ్యను తగ్గించేందుకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు. అన్ని విభాగాల ఉన్నతాధికారులు తమ విభాగాల పనితీరును మెరుగుపర్చేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. వివిధ విభాగాల ఉన్నతాధికారులు వారంలో తమకు కేటాయించిన సచివాలయాలను తప్పనిసరిగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించాలని, నోటీసు బోర్డుల ద్వారా సమాచారం ప్రజలకు అందేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్‌లు శకుంతల, కేవీ.సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.పీ.రత్నావళి, సిటీ ప్లానర్ ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ డీ.వెంకటలక్ష్మి, ఏడీహెచ్.శ్రీనివాసు, ఎస్టేట్ ఆఫీసర్ ఓ.శ్రీనివాస్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.రవిచంద్, మేనేజర్ బీ.శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

భవన నిర్మాణాన్ని పరిశీలించిన వీఎంసీ కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయ ఆవరణలో నిర్మాణంలోని నూతన భవనాన్ని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణం స్థితిగతులు, అక్కడ అందుబాటులోని మౌలిక సదుపాయాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మూడో ఫ్లోర్‌లో జరుగుతున్న మార్బుల్, సీలింగ్, విద్యుత్, ప్లాస్టింగ్ పనులను పరిశీలించారు. పనులు వేగవంతంచేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ప్రభాకరరావు, ఈఈ వెంకటేశ్వరరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

సత్యగోపాల్‌కు పరామర్శ

విశాలాంధ్ర-అవనిగడ్డ : పోతరాజు సత్యగోపాల్ అనారోగ్యం నుండి త్వరగా కొల్కొని తన విధులకు హాజరు కావాలని చైల్డ్ హుడ్ స్నేహితులు కోరారు. అవనిగడ్డలో మెడికల్ షాపు యజమాని పోతరాజు శ్రీమన్నారాయణ కుమారుడు సత్యగోపాల్ బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది స్వగృహానికి చేరుకోవడంతో సోమవారం చైల్డ్ హుడ్ గ్రూప్ అధ్యక్షులు మత్తి శ్రీనివాసరావు, ఆంధ్ర ఎడ్మిన్ దివి లీలా కృష్ణ, గ్రూప్ సభ్యులు వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని మందుల కొనుగోలు నిమిత్తం 10 వేల రూపాయలను ఆర్థిక సాయం గా అందచేసి అనారోగ్యం నుండి త్వరగా కొల్కొని తన విధులకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ అధ్యక్షులు అలపర్తి గోపాలకృష్ణ, సామర్ల మల్లి, బండె శ్రీను, అన్నపరెడ్డి కృష్ణయ్య, జమ్మలమడక భాస్కర్, పర్చూరి మురళి, కమ్మిలి ప్రసాద్ లతో పాటు గ్రూప్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.